## శ్రీ భాగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో బాలవికాస్ పై అవగాహన.

**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 15:**కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి లో వేంచేసియున్న శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం బాలవికాస్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా బాలవికాస్ కన్వీనర్ గాయత్రి, జిల్లా ప్రెసిడెంట్ గోవిందరాజులు, జిల్లా మహిళా విభాగం కోఆర్డినేటర్ తుమ్మలపల్లి కుమారి, వీరవరం బేబీ, చిట్టిబాబు,వీరవరం సమితి కన్వీనర్ స్వామి ఆశీస్సులతో ఆదివారం నియమితులైన సత్యనారాయణ కిర్లంపూడి సబ్ డివిజన్ జయబాబు,, కిర్లంపూడి బాలవికాస్ కన్వీనర్ దాడి లక్ష్మి భారతి,కన్వీనర్ బోనం శ్రీను, సమితి సభ్యులు బాలవికాస్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.



పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

## కూళ్ల గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ

**రామచంద్రపురం/కె. గంగవరం, మార్చి 15:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలోని కె. గంగవరం మండలం కూళ్ల గ్రామంలో రూ. కోటి వ్యయంతో నిర్మించనున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఆదివారం అంకురార్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్ర పాల్గొన్నారు.ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా స్వామివారి విగ్రహాలను బాలాలయంలోకి తరలించే పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక చొరవతో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక భావాలను గౌరవిస్తూ ఈ ఆలయం మరింత అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.

చిట్టూరి రామ్మోహనరావు సేవలు అభినందనీయంకూళ్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు,విశ్రాంత ఉపాధ్యాయులు చిట్టూరి రామ్మోహన రావు గ్రామ అభివృద్ధి కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని వాసంశెట్టి సత్యం తెలిపారు. గ్రామా భివృద్ధి కోసం సొంత నిధులను వెచ్చిస్తూ నిరంతరం కృషి చేయడం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి రక్షణ స్లాబ్ నిర్మాణానికి శంకుస్థాపనగ్రామంలో ఉన్న డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహ రక్షణ కోసం పై స్లాబ్ నిర్మాణానికి రూ.1.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులకు వాసంశెట్టి సత్యం, చిట్టూరి రవీంద్ర కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.మత్స్యకారుల మార్కెట్ షెడ్ ప్రారంభంగ్రామంలోని మత్స్యకారుల సౌకర్యార్థం రూ.1 లక్ష వ్యయంతో నిర్మించిన మార్కెట్ షెడ్డును వాసంశెట్టి సత్యం ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు. దీని ద్వారా మత్స్యకారులు తమ చేపలను విక్రయించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.సిమెంట్ బెంచ్‌ల ప్రారంభం ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఎదురుగా రూ.60 వేల వ్యయంతో నిర్మించిన సిమెంట్ బెంచ్‌లను కూడా ప్రారంభించారు.ఈ సదుపాయం ప్రజలకు



విశ్రాంతి కోసం ఉపయోగ పడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా కూళ్ల గ్రామ అభివృద్ధి కోసం చిట్టూరి రామ్మోహనరావు చేస్తున్న సేవలను వాసంశెట్టి సత్యం, చిట్టూరి రవీంద్ర, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, టిడిపి గ్రామ అధ్యక్షులు చిట్టూరి సుబ్బారావు, దామినేని శ్రీనివాస్, కనకాల సుబ్బరాజు తదితరులు ప్రశంసించారు.కార్యక్ర మంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతుల అవగాహనకు 'రైతన్న మీకోసం' వారోత్సవాలు

**కాజులూరు, పెన్ పవర్,మార్చి 15:**రాబోయే 2026--27 వ్యవసాయ సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులను అప్రమత్తం చేయడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "రైతన్న మీకోసం" వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కాజులూరు వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమాన్ని కాజులూరు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో మార్చి 16, 17, 18 మరియు 23, 24, 25 తేదీలలో నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ రంగానికి సంబంధించిన పంచసూత్రాల అమలు, రాబోయే కాలంలో ఉండే ఎల్--నినో ప్రభావం, అలాగే ఎల్--నినో పరిస్థితులను తట్టుకునే సాగు విధానాలపై అవగాహన కల్పించనున్నారు.కార్యక్రమంలో భాగంగా రైతు సేవా కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు తమ పరిధిలోని రైతులతో సమావేశమై ఏపీఏఐఎంఎస్ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేయించనున్నారు. ప్రతిరోజూ సుమారు 90 రైతు కుటుంబాలు కలిసి ముఖ్యమంత్రి కి లేఖను అందజేయనున్నారు. అలాగే వేసవి వర్షాలను వినియోగించుకుంటూ ఎల్--నినో ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు ఎండ విత్తనాల పద్ధతి (పీఎండీఎస్) గురించి రైతులకు వివరించనున్నారు.ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల కమిటీ సభ్యులు అయిన వీఏఏ, వీహెచ్ఏ, సీఆర్‌పీలు, మత్స్య మరియు పశుసంవర్ధక సహాయకులు, వీఆర్‌ఓలు, అలాగే ప్రగతిశీల రైతులు కలిసి ఇంటింటికీ వెళ్లి నిర్వహిస్తారు. రైతులకు ఎల్--నినో ప్రభావం, పీఎండీఎస్ సాగు విధానం, స్మార్ట్‌ఫోన్‌లలో రైతు యాప్ వినియోగం వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించనున్నారు.ఈ ఆరు రోజుల కార్యక్రమం అనంతరం 2026--27 వ్యవసాయ సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడానికి ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.



## చింతలూరు శ్రీ నూకంబికా అమ్మవారి ఆలయ రాజగోపురాలపై పసిడి కుండలు ప్రతిష్ట

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 15;**చింతలూరు శ్రీ నూకంబికా అమ్మవారి ఆలయ రాజగోపురాలు ప్రతిష్ట సందర్భంగా పసిడి కుండలు దాతలు దేవస్థాన ఆధ్వర్యంలో వేదమంత్రోత్సవాల మధ్య అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారి పసిడి కుండలకు బూరులు నివేదన చెల్లించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల విరాళాలతో సుమారు 5000 మందికి అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వీరి అప్పారావు గౌడ్ ధర్మకర్త మండలి సభ్యులు ఆలయ కార్యనిర్వహణాధికారి ఉండవల్లి వీర్రాజు చౌదరి దాతలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వేలంకలో ఘనంగా శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు.

-వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నాన్ వెజ్ వంటకాలతో అన్నదానం.



**కిర్లంపూడి,పెన్ పవర్, మార్చి 15:**కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక జగనన్న కాలనీలో వెలసిన గ్రామ దేవత శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించికొని నాన్ వెజ్ వంటకాలతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దోమాల గంగాధర్,నీలగిరి చిట్టిబాబు,శెట్టి చిన్న సత్తిబాబు మాట్లాడుతూ శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ 2 వ అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామ ప్రజల సహాయ సహకారాలతో మహా అన్నదానం కార్యక్రమం చేయడం జరిగిందన్నారు.శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి చల్లని చూపుతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ మహా అన్నదానానికి సహకరించిన గ్రామ ప్రజలకు,అన్న ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.అన్న ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో దోమాల కృష్ణ జడ్జి,బేతాళ భాస్కరరావు,ఇంటి చెల్లారావు ఆలయ కమిటీ సభ్యులు అడబాల శ్రీను,దోమాల రాజా,దేవర దావీదు,శెట్టి పెద్ద సత్తిబాబు,శెట్టి సాంబ మూర్తి, నీలగిరి అప్పోజి,శెట్టి బుజ్జి, ఇంటి తమ్మాజీ,ఎలుబండి శివ,దోమాల అశోక్,నీలగిరి కాశీ, అల్లు లోవ,బస్సా చిట్టిబాబు,ఆకుల పెద్దకాపు గ్రామస్తులు,గ్రామ పెద్దలు, జగనన్న కాలనీ యూత్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘాటి సెంటర్‌లో కాన్సీరాం 92వ జయంతి వేడుకలు



**కాకినాడ, పెన్ పవర్,, మార్చి 15:**మాన్యశ్రీ కాన్సీరాం గారి 92వ జయంతి సందర్భంగా ఘాటి సెంటర్‌లో దళిత, గిరిజన, బీసీ, ముస్లిం, క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాన్సీరాం విగ్రహ దాత కుందేటి మోజేష్ కుమార్ హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భద్రం మాస్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టి బహుజనులకు రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన మహోన్నత నాయకుడు కాన్సీరాం అని అన్నారు. ఈ దేశంలో అత్యధిక శాతం ఉన్న బీసీలు విద్యా, ఉద్యోగ రంగాల్లో మాత్రమే రిజర్వేషన్లు పొందుతున్నారని, కానీ రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. రెండవ రౌండ్ టేబుల్ సమావేశం సందర్భంగా జరిగిన పరిణామాలను ప్రస్తావిస్తూ బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు అందకపోవడానికి ఉన్న చారిత్రక కారణాలను వివరించారు. బీసీలలో చైతన్యం పెరిగినప్పుడే దేశంలో సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు.

ముఖ్య అతిథి కుందేటి మోజేష్ కుమార్ మాట్లాడుతూ 1934 మార్చి 15న జన్మించిన కాన్సీరాం డాక్టర్ అంబేద్కర్ రచించిన "కుల నిర్మూలన" గ్రంథం ద్వారా ప్రేరణ పొంది బహుజన సమాజ అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేసి బహుజనులకు రాజకీయ చైతన్యం కల్పించిన మహోన్నత నాయకుడిగా ఆయనను కొనియాడారు. మొదటగా దళిత శోషిత సమాజ్ సంఘర్షణ సమితి (డీఎస్-4)ను స్థాపించి, తరువాత ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ అండ్ మైనార్టీ కమ్యూనిటీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (బామ్‌సెఫ్)ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆ ఆలోచనల ఆధారంగా 1984లో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)ను స్థాపించి డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టారని, మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా నిలబెట్టడంలో కాన్సీరాం పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన, బీసీ, ముస్లిం, క్రైస్తవ ఐక్యవేదిక సభ్యులు అమలు దాసు నూకరాజు, కొండేపూడి రవి, సిద్ధాంతపు రాజు, ఆవుపాటి ఉమాశంకర్, కొమ్ముకూరి నాగేశ్వరరావు, పాలేటి కృపానందం, ఆరుగుల అప్పారావు, గడ్డం రవి, పైడిమల్ల రాంబాబు, తాతపూడి అప్పారావు, దూలంపూడి రవి, ఈదరాడ చంటి, ఎర్రవరపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే దైవ కృప ఆటో యూనియన్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి : డాక్టర్ నాయుడు

**కాకినాడ, పెన్ పవర్,మార్చి 15:**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల (స్వయం ప్రతిపత్తి) అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు పేర్కొన్నారు. స్థానిక లక్ష్మీనారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే సేవా కార్యక్రమాలలో భాగంగా ఈసారి పచ్చదనం--పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బృందాలుగా విడిపోయి కళాశాల సమీపంలోని సురేష్ నగర్ పబ్లిక్ పార్క్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పార్క్‌ను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఆదివారం రోజున కూడా సమాజ సేవకు కొంత సమయాన్ని కేటాయించడం అభినందనీయమని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించే ప్రయత్నం చేయాలని సూచించారు. స్వచ్ఛ భారత నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల కార్యదర్శి డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, డి. అశ్విని మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## ర్యాలి క్షేత్రంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి దర్శనం




**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి 15:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలసిన శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి దేవస్థానంను కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంధం వెంకట లక్ష్మి సరస్వతి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆమెకు అర్చకులు సంప్రదాయబద్ధంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూజల అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేయగా, వేద పండితులు వెంకట అవధాని వేద ఆశీర్వచనాలు చేశారు. ఆలయ అసిస్టెంట్ అధికారి వై. శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం, చిత్రపటంతో గంధం వెంకట లక్ష్మి సరస్వతిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి


- మండల విద్యాశాఖాధికారులు పి.వి. ప్రసాదరావు, ఏ. సత్యనారాయణ .



**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి 15:**ఆత్రేయపురం మండలంలో ఈ నెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్న ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారులు పి.వి. ప్రసాదరావు, ఏ. సత్యనారాయణ తెలిపారు. మండలంలోని ర్యాలి, ఆత్రేయపురం, పేరవరం కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు.మండలంలో మొత్తం 609 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని పేర్కొన్నారు. వీరిలో బాలురు 303 మంది, బాలికలు 306 మంది ఉన్నారని తెలిపారు.

ర్యాలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 237 మంది, పేరవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 121 మంది, ఆత్రేయపురంలోని ఎమ్.జి. ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 251 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వారు చెప్పారు.

## శ్రవణ నక్షత్ర మాస కళ్యాణం వైభవంగా





**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి 15:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి ఆలయంలో ఆదివారం శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకొని నిర్వహించే మాస కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు, ఖండవల్లి సీతారామాచార్యులు వేద పండితులు వెంకట అవధాని మంత్రోచ్చారణల నడుమ శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, కళ్యాణోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య దర్శనం చేసుకుని కళ్యాణోత్సవంలో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు.

మాస కళ్యాణం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజనసందోహంతో కళకళలాడింది. వేద పండితులు మంగళవాద్యాల నడుమ వేద మంత్రాలతో కార్యక్రమాలను నిర్వహించగా భక్తులు భక్తి భావంతో పాల్గొన్నారు. కుటుంబ సౌఖ్యం, వివాహం, సంతానం, విద్యాభివృద్ధి, ఉద్యోగ ప్రాప్తి, బదిలీలు, పదోన్నతులు, విదేశీ ప్రయాణాలు, ఆరోగ్యం, వ్యాపార అభివృద్ధి వంటి కోరికల సాధన కోసం ఈ మాస కళ్యాణంలో పాల్గొనడం విశేష ఫలితాన్ని ఇస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు. అలాగే తదుపరి శ్రవణ నక్షత్ర మాస కళ్యాణోత్సవాన్ని ఏప్రిల్ 12, 2026న నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి బి. వెంకటరమణమూర్తి తెలిపారు. భక్తులు రూ.750 రుసుము చెల్లించి ఆన్‌లైన్ ద్వారా కూడా మాస కళ్యాణంలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం భక్తులు 99113 34733 ఫోన్ నంబర్‌కు సంప్రదించి నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

కళ్యాణోత్సవంలో ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని పోస్టు ద్వారా పంపించే ఏర్పాట్లు కూడా చేసినట్లు వివరించారు.

# వేసవి తాపం తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభం





**ర్యాలిలో అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు**

**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి 15:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి తాపం నుంచి ఉపశమనంకల్పించేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామంలోని అన్నపూర్ణ డే కేర్ హోమ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని క్రియేటివ్ గ్రూప్ అధినేత కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి దంపతులు ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు సందర్భంగా అక్షయ సేవా సంస్థ ఆధ్వర్యంలో బాటసారులు, సందర్శకులకు పుచ్చకాయ జ్యూస్, మజ్జిగ పంపిణీ చేశారు. ర్యాలి సందర్శించేందుకు వచ్చే యాత్రికులు, స్థానికులకు వేసవి కాలంలో తాగునీరు, చల్లని పానీయాలు అందించేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## వాడపల్లి వెంకన్న అన్నదాన పథకానికి రూ.1.01 లక్షల విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 15:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వాడపల్లికు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆదివారం దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారి నిలువెత్తు దర్శనం చేసుకుని తీర్థప్రసాదం స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామానికి చెందిన జవ్వాది సూర్యనారాయణమూర్తి కుటుంబ సభ్యులు స్వామివారి అన్నదాన పథకానికి రూ.1,01,116 విరాళంగా అందజేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య వారికి ఆశీర్వచనం అందించగా, ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

## జనార్ధన స్వామి ఆలయంలో పదవ తరగతి విద్యార్థులు పూజలు




**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 15;**నారద ప్రతిష్టిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయంలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులంతా తరలివచ్చి తమ హాల్ టికెట్లను స్వామివారి పాదాలు చెంత ఉంచి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు విద్యార్థులతో మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహంతో పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులు తెచ్చుకోవాలని తన ఆకాంక్ష వ్యక్తం చేశారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## కన్నులపండువగా జనార్ధనునికి లక్ష తులసీ అర్చన



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 15;**ఐదు వేల ఏళ్ళ నాటి నారద మహర్షి చేత ప్రతిష్టించబడిన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయంలో ఆదివారం పాల్గుణ బహుళ ఏకాదశీ యుక్త ద్వాదశీ కావడంతో స్వామివారికి లక్ష తులసీ అర్చన కార్యక్రమం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. ప్రత్యేక హోమాలు జరిపించారు. అనంతరం లక్ష తులసీ అర్చన జరిపారు.ఖండవిల్లి వెంకట సత్య ప్రభాకరాచార్యులు,అంగర భగవానాచార్యులు,ఖండవిల్లి సూర్య సత్యనారాయణ చార్యులు,ఖండవిల్లి నారాయణాచార్యులు, పెద్దింటి భార్గవాచార్యులు, ఖండవిల్లి కృష్ణమాచార్యులు,ఖండవిల్లి సూర్యనారాయణ చార్యులు, అంగర రంగాచార్యులు,ఖండవిల్లి విఖనస ఆచార్యులు,పెద్దింటి వెంకటాచార్యులు వైఖానస ఆగమోక్తంగా అన్ని కార్యక్రమాలు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్రకుమార్ అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

## ర్యాలి ఉమా కమండలేశ్వర స్వామి దేవస్థానంలో షాపుల అద్దె హక్కుల టెండర్



**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి15:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్‌లో ఐదు దుకాణాల అద్దె హక్కుల కోసం టెండర్- కమ్-పబ్లిక్ ఆక్షన్ నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. వెంకటరమణమూర్తి తెలిపారు.

ఈ దుకాణాల అద్దె హక్కులు మూడు సంవత్సరాల కాలపరిమితికి (01-04-2026 నుంచి 31-03-2029 వరకు) ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మార్చి 17న ఉదయం 10 గం, దేవదాయ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో టెండర్-కమ్-పబ్లిక్ ఆక్షన్ నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యక్తులు పూర్తి వివరాల కోసం దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.దేవస్థాన ఛైర్మన్ బందెల సత్తిపండు, ధర్మకర్తల మండలి సభ్యులు,

# ఉపాధ్యాయులకు ఘన సత్కారం




**అల్లవరం,పెన్ పవర్,మార్చి15:**అల్లవరం మండలం గోడితిప్ప గ్రామంలో స్కూల్ ఉపాధ్యాయులు,ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులు అందరూ కలిసి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బదిలీపై వేరే స్కూళ్లకు వెళ్లిన టీచర్లకు ఘనంగా సన్మానంనిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చిట్టినీడి శ్రీదేవి శ్రీనివాసరావు హాజరైనారు. సర్పంచ్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన ముత్యాల నరసింహారావు,మోసుగంటి లక్ష్మీప్రసన్న ,సాల్మన్ రాజు ఈ పాఠశాలకు అభివృద్ధికి కృషి చేస్తానని, విద్యార్థులకు చక్కగా బోధించారని మరల అవకాశం ఉంటే ఈ పాఠశాలకు వచ్చి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కొల్లు వేణుగోపాల్ మాట్లాడుతూ గతంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన ముత్యాల నరసింహారావు గురించి, అతను చేసిన అభివృద్ధి పనుల గురించి కొనియాడారు. అలాగే పాఠశాలలో పనిచేసిన మోసుగంటి శ్రీలక్ష్మీప్రసన్న ఆమె విద్యార్థులకు విద్య నేర్పిన విధానం గురించి కొనియాడారు. అలాగే ఈ పాఠశాలలో పనిచేసిన ఎం టి ఎస్ టీచర్ టి సాల్మన్ రాజు గురించి అతని చేసిన సేవ గురించి కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఈ పాఠశాలలో పనిచేసినప్పుడు ఎస్ఎంసి చైర్మన్ విద్యార్థులు తల్లిదండ్రులు చక్కగా సహకరించారని, మరల అవకాశం ఉంటే ఈ స్కూల్ కోరుకుని మరల సేవలందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ ఎస్. సత్యనారాయణ , బసవా శేషాంబ ,చిట్టినీడి శ్రీనివాసరావు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

